Registered No. HSE/49. [Price : Rs.2.00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 6]** **AMARAVATI, THURSDAY, 20th MAY 2021.**

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 20th May, 2021.

## L. A. BILL No. 6 of 2021.

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH MUNICIPALITIES ACT, 1965 AND THE ANDHRA PRADESH MUNICIPAL CORPORATIONS ACT, 1994.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy Second Year of the Republic of India as follows, -

**1.** (1) This Act may be called the Andhra Pradesh Municipal Laws (Amendment) Act, 2021. Short title and Commencement.

(2) It shall be deemed to have come into force on and from the 31st December, 2020.

**2.** In the Andhra Pradesh Municipalities Act, 1965,- Amendment of Act No. 6 of 1965.

(1) in section 2, in Clause (42-a), the following shall be added, namely, -

"Notwithstanding anything contained in this clause, the areas mentioned in Column (3) of Schedule X shall be deemed to have been constituted as the smaller urban area as specified in the corresponding entry of Column (2) of the said Schedule, where no elected body of the Gram Panchayat constituted for such area is in existence."



J. 59/21

(2) in section 3, after sub-section (1-A), the following sub-section shall be inserted namely,-

"(1-B) (i) Notwithstanding anything contained in sub-section (1-A), the areas mentioned in Column (3) of Schedule XI shall stand included and form part of the area governed by the Municipality shown in the corresponding entry of Column (2) of the said Schedule, where no elected body of the Gram Panchayat constituted for such area is in existence.

(ii) Notwithstanding anything contained in any other Laws for the time being in force, all the consequences arising out of the inclusion of the Grampanchayats into the Schedule including the process of de-notifying the Grampanchayats under the Andhra Pradesh Panchayat Raj Act, 1994 shall be deemed to have been completed.

Act No. 13 of 1994.

(3) after Schedule IX, the following Schedules X and XI shall be added, namely,-

**SCHEDULE X**
**(section 2 (42-a))**

| Sl. No | Smaller Urban Area Constituted | Grampanchayats/ Areas to be constituted | Grade | Total No. of Wards | Name of the District |
|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| (1) | YSR Tadigadapa | 1.Tadigadapa,<br>2.Kanuru,<br>3.Yenamalakuduru<br>4.Poranki | First | 38 | Krishna |
| (2) | Rajam | 1.Rajam<br>2.Saradhi<br>3.Kondampeta<br>4.Kottavalasa &<br>5.Ponugutivalasa | Nagarapanch ayat | 20 | Srikakula m |
| (3) | Alluru | 1.Alluru<br>2.Singampeta<br>3.Narthmopooru | Nagarapanch ayat | 20 | SPSR Nellore |
| (4) | B.Kothakota | B.Kothakota | Nagarapanch ayat | 20 | Chittoor |
| (5) | Chinthalapu di | Chinthalapudi | Nagarapanch ayat | 20 | West Godavari |
| (6) | Podili | 1.Podili<br>2.Kambalapadu<br>3.Madalavaripalem<br>4.Nandipalem | Nagarapanch ayat | 20 | Prakasam |

**SCHEDULE XI**
**(section 3(1-B))**

| Sl. No | Municipality into which Grampanchayats/areas are included | Grampanchayats/Areas to be included | Name of the District |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| (1) | Palacole | 1.Kontheru & Adavipalem<br>2.Ullamparru<br>3.Palacol Rural<br>4.Poolapalli & Baggeswaram<br>5.Varidhanam | West Godavari |
| (2) | Tadepalligudem | 1.Kondrupolu<br>2.L.Agraharam<br>3.Kuchanapalli<br>4.Prathipadu<br>5.Padala | West Godavari |
| (3) | Tanuku | 1.Venkatarayapuram Town-ship<br>2.Paidiparru<br>3.Veerabhadrapuram | West Godavari |
| (4) | Bhimavaram | 1.Kovvada Anavaram<br>2.China Amiram<br>3.Rayalam<br>4.Thaderu | West Godavari |
| (5) | Tadepalli | 1.Prathuru<br>2.Vaddeswaram<br>3.Penumaka<br>4.Ippatam<br>5.Mallampudi<br>6.Chirravuru<br>7.Gundemeda<br>8.Undavalli<br>9.Kunchanapalli<br>10.Kolanukonda | Guntur |
| (6) | Mangalagiri | 1. Atmakur<br>2. Nowluru<br>3. Bethapudi<br>4. Yerrabalem<br>5. Chinakakani<br>6. Nidamarru,<br>7. Nutakki,<br>8. Kaza,<br>9. Chinavadlapudi,<br>10.Ramachandrapuram<br>11.Pedavadlapudi. | Guntur |
| (7) | Bapatla | 1. Kondbotlavaripalem village of Kondbotlavaripalem GP<br>2. Asodivaripalem village of Asodivaripalem GP<br>3. Maruproluvaripalem & Maddiboinavaripalem villages of Maruproluvaripalem GP<br>4. Chinthyayapalem, Muthayapalem Machavaripalem& | Guntur |

| | | | |
|---|---|---|---|
| | | Mastypuri villages in Muthayapalem GP<br>5. Vallurivaripalem village of Pinniboinavaripalem GP<br>6. Nandirajuthota & Hyderpet villages of Nandirajuthaota of GP<br>7. Darivadakothapalem, Kukkalavaripalem, Mahatmajipuram, YSR Nagar, Subbareddypalem, & Nagendrapuram villages of West Bapatla GP<br>8. Adarsa Nagar, Hanumantha Nagar, Rama Nagar and Suryalanka villages of Adavi GP | |
| (8) | Ponnur | 1.Chintalapudi<br>2.Pedaitikampadu<br>3.Vaddimukkala<br>4.Kattimpudi<br>5.Aluru | Guntur |
| (9) | Kandukur | 1.Divivaripalem<br>2.Ganigunta<br>3.Anandapuram<br>4.Chuttagunt<br>5.Gallavaripalem<br>6.Mukkodipalem<br>7.Kandravaripalem<br>8.Shameerpalem<br>9.Anandapuram (SC Colony)<br>10.Anandapuram (ST Colony) | Prakasam |
| (10) | Kavali | Chowdarypalem | SPSR Nellore |
| (11) | Gudur (Nellore Dist) | 1.Potupalem<br>2.Chillakuru<br>3.Chennuru<br>4.Divipalem<br>5.Nellaturu | SPSR Nellore |
| (12) | Srikalahasti | 1. Edulagunta, Saibaba Nagar, Vaddikandriga, Ramachandrapuram&LIC Colony of Thottambedu GP Part<br>2. Dommarapalem village of Udamalapadu GP Part<br>3. Narayanapuram GP<br>4. T.M.V.Kandriga GP<br>5. Aravakothuru GP &<br>6. Urandhuru GP | Chittoor |

| | | | |
|---|---|---|---|
| (13) | Gudivada | 1.Valivarthipadu<br>2.Lingavaram<br>3.Billapadu<br>4.Bommuluru<br>5.Mallayapalem<br>6.Bhushanagulla | Krishna |

Amendment of Act No.25 of 1994.

**3.** In the Andhra Pradesh Municipal Corporations Act, 1994,-

(1) in section 3, after sub-section (3), the following sub-section shall be inserted, namely,-

"(3-A) (i) Notwithstanding anything contained in sub-sections (2) and (3), the areas mentioned in Column (3) of Schedule shall stand included and form part of the area governed by the Municipal Corporations shown in the corresponding entry of Column (2) of the said Schedule, where no elected body of the Gram Panchayat constituted for such area is in existence.

(ii) Notwithstanding anything contained in any other Laws for the time being in force, all the consequences arising out of the inclusion of the Grampanchayats into the Schedule including the process of de-notifying the Grampanchayats under the Andhra Pradesh Panchayat Raj Act, 1994 shall be deemed to have been completed."

ct No 13 of 1994.

(2) In the said Act, the following Schedule shall be added, namely,-

**SCHEDULE**
**(section (3-A)**

| Sl.No | Municipal Corporation into which Grampanchayats/ areas are included | Grampanchayats/Areas to be included | Name of the District |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| (1) | Srikakulam | 1.Peddapadu<br>2.Patrunivalasa<br>3.Khajipeta<br>4.Chaparam<br>5.Killipalem<br>6.Thotapalem<br>7.Kusalapuram | Srikakulam |
| (2) | Rajamahendravaram | 1. Satellite City<br>2. Katheru<br>3. Hukumpeta<br>4. Bommuru<br>5. Dowleswaram<br>6. Pidimgoyyi<br>7. Rajavolu<br>8. Thorredu<br>9. Venkatanagaram<br>10. Vemagiri | East Godavari |

4. (1) The Andhra Pradesh Municipal Laws (Third Amendment) Ordinance, 2020 (Ordinance 17 of 2020) is hereby repealed. Repeal and Savings.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Registrar General & Census Commissioner, India in D.O No. 9/33/2019-CD Lr. dt.28.07.2020 has instructed all the States/UTs to give effect to the changes in administrative boundaries, if any, latest by 31.12.2020 and to send the copies of the notifications to concerned Directorate of Census Operations in the State/UT with its endorsement to their office and to ensure that no changes, whatsoever, are effected after 31.12.2020 till census is over since finalisation of administrative units is pre-requisite for successful conduct of Census.

Since the changes in administrative boundaries of the Municipalities /Corporations to be completed before 31.12.2020 as per the instructions of the Registrar General and Census Commissioner, India and the Legislative Assembly is not in sessions, it is proposed to amend the Municipal Laws through an Ordinance.

It is a Constitutional Mandate that elections to the Urban Local Bodies have to be conducted before expiry of their Term of Office. Since the Term of Office to the Urban Local Bodies was already expired and if it is followed the existing procedure for merger of GPs/Areas into ULBs, it would be very difficult to conduct elections, immediately, within a time frame in consonance with Constitutional Mandate.

The proposed Grampanchayats which have acquired urban characteristics and the peri-urban areas which have potential and robust urban features were identified by Collectors & District magistrates in consultation with various stakeholders and recommended for merger into adjoining Urban Local Bodies and also for constitution as new Urban Local Bodies.

The Local Bodies are being governed under different Departments and Enactments, viz., Municipal Corporations Acts, Municipalities Act and the Panchayat Raj Act. As each Act is an independent Act and no Act has overriding effect over other provisions of other Acts, it has become difficult for the Departments concerned to comply with inter play provisions of each Act and Rules made there under. More over, the Andhra Pradesh Municipalities (Inclusion or Exclusion of areas into/from the inclusion of Municipalities/ Nagarpanchayats) Rules, 2015 are complex and time consuming in implementation. It also prescribes procedure that has to be followed by Gramapanchayats/ PR&RD Department and the procedure to some extent is in conflict with the procedure prescribed under Andhra Pradesh Grampanchayats (Declaration/De-notification/Constitution of Villages) Rules, 2007.

The orders issued by the Government to merge the Gram Panchayats/Areas into ULBs were thwarted by the Hon'ble High Court on the ground of procedural irregularities etc. Thus, the above cases of merger etc., at present, are pending in the Hon'ble High Court of Andhra Pradesh.

However, when consulted the Advocate General of Andhra Pradesh, High Court regarding the Court cases pending in Hon'ble High Court of Andhra Pradesh, on inclusions of G.Ps /Constitution of ULBs and the matter is sub-judice, the Advocate General has opined that the process of merger was initiated by the State in the month of December, 2019 which is much prior to the date of issuance of Election Notification. Furthermore, it

is well settled that the basis of a challenge before the Court to a decision of the State can be taken away by way of an amendment. In the present case the challenge to the decision to demerge the Gram Panchayats is being taken away by way of the present amendment. In such circumstances there cannot be a question of pendency of cases since the present exercise of promulgating an Ordinance is akin to the legislative action as held by the Hon'ble Supreme Court in Krishna Kumar Singh Vs State of Bihar (2017) 2 SCJ 136.

The Advocate General has also opined that in any event the State Election Commission did not issue election notification in respect of 13 Municipalities and 2 Municipal Corporations, there cannot be a challenge on the ground that the process of merger is initiated during the operation of interim orders and final orders passed by the Hon'ble High Court of Andhra Pradesh in several writ petitions. Thus, he opined that the pendency of cases might not have a bearing on the promulgation of an Ordinance.

It is proposed to include Ninty Six (96) Grampanchayats into fifteen (15) Urban Local Bodies, which are adjacent to thirteen (13) Municipalities and two (2) Municipal Corporations and also proposed to constitute Six (6) Urban Local Bodies by merging Eighteen (18) Grampanchayats. The Andhra Pradesh State Election Commission did not issue any notification giving election programme in respect of the above Fifteen (15) ULBs. When the file was referred, the PR&RD Department has informed that election notices were not issued in respect of Gramapanchayats proposed for inclusion in to the Fifteen (15) Urban Local Bodies and also for constitution of Six (6) ULBs, for conduct of elections to MPTCs.

Since the changes in administrative boundaries of the Municipalities /Corporations to be completed before 31.12.2020, as per the instructions of the Registrar General and Census Commissioner, India and the Legislative Assembly was not then in sessions, it was proposed to amend the Municipal Laws through an Ordinance.

Accordingly, it has been decided to amend the Andhra Pradesh Municipalities Act, 1965 (Act No. 6 of 1965) and the Andhra Pradesh Municipal Corporations Act, 1994 (Act No. 25 of 1994) suitably.

As the Legislature of the State was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Ordinance, 2020 (Andhra Pradesh Ordinance 17 of 2020) was promulgated by the Governor on the 31st December, 2020.

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**B.SATYANARAYANA**
**MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT DEPARTMENT**

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2021, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**B.SATYANARAYANA**
**MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT DEPARTMENT**

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2021, మే నెల, 20వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2021లోని 6వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965 మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలక కార్పొరేషన్ల చట్టము, 1994ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై రెండవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (సవరణ) చట్టము, 2021 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, 2020, డిసెంబర్ 31వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965లో,- 1965లోని 6వ చట్టమునకు సవరణ.

(1) 2వ పరిచ్ఛేదపు ఖండము (42-ఎ)లో ఈ క్రింది దానిని చేర్చవలెను, అదేదనగా,-

"ఈ ఖండములో ఏమి ఉన్నప్పటికీ, అనుసూచి Xలోని 3వ గడిలో పేర్కొన్నట్టి ప్రాంతములు, అట్టి ప్రాంతమునకు ఏర్పాటు చేయబడిన గ్రామ పంచాయతీకి ఎన్నికైన నికాయము ఏదీలేనపుడు, సదరు అనుసూచిలోని 2వ గడిలో అందుకు అనుగుణమైన నమోదులో నిర్దిష్టపరచిన చిన్నపట్టణ ప్రాంతముగా ఏర్పాటు చేయబడినట్లు భావించబడవలెను."

(2) 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1-ఎ) తరువాత ఈ క్రింది ఉప-పరిచ్ఛేదములను చొప్పించవలెను, అవేవనగా,-

"(1-బి) (i) ఉప-పరిచ్ఛేదము (1-ఎ)లో ఏమి ఉన్నప్పటికీ, అనుసూచి XIలోని 3వ గడిలో పేర్కొన్నట్టి ప్రాంతములు, అట్టి ప్రాంతమునకు ఏర్పాటు చేయబడిన గ్రామ పంచాయతీకి ఎన్నికైన నికాయము ఏదీ లేనపుడు, సదరు అనుసూచి 2వ గడిలో అందుకు అనుగుణమైన నమోదులో చూపిన పురపాలిక పాలనలో ఉన్న ప్రాంతములో చేర్చబడి అందులో భాగమై ఉండును.

(ii) ప్రస్తుతము అమలులో ఉన్న ఏవేని ఇతర శాసనములలో ఏమి ఉన్నప్పటికి, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం, 1994 క్రింద గ్రామ పంచాయతీని తొలగించే ప్రక్రియతో సహా అనుసూచిలో గ్రామ పంచాయతీలను చేర్చడం వలన ఉత్పన్నమయ్యే అన్ని పర్యవసానములు పూర్తిఅయినట్లుగా భావించవలెను." 1994లోని 13వ చట్టము.

(3) IXవ అనుసూచి తరువాత ఈ క్రింది అనుసూచిలు X మరియు XIలను చేర్చవలెను, అవేవనగా,-

అనుసూచి X

(పరిచ్ఛేదము 2(42-ఎ))

| వరుస సంఖ్య | ఏర్పాటు చేయబడిన చిన్న పట్టణ ప్రాంతము | ఏర్పాటు చేయబడిన గ్రామ పంచాయతీలు/ ప్రాంతములు | గ్రేడు | మొత్తము వార్డుల సంఖ్య | జిల్లా పేరు |
|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| (1) | వైఎస్ఆర్ తాడిగడప | 1. తాడిగడప<br>2. కానూరు<br>3. యనమలకుదురు<br>4. పోరంకి | మొదటి | 38 | కృష్ణా |
| (2) | రాజాం | 1. రాజాం<br>2. సారధి<br>3. కొండంపేట<br>4. కొత్తవలస మరియు<br>5. పొనుగుటివలస | నగర పంచాయతీ | 20 | శ్రీకాకుళం |
| (3) | అల్లూరు | 1. అల్లూరు<br>2. సింగంపేట<br>3. నార్త్‌మోపూరు | నగర పంచాయతీ | 20 | ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు |
| (4) | బి. కొత్తకోట | బి. కొత్తకోట | నగర పంచాయతీ | 20 | చిత్తూరు |
| (5) | చింతలపూడి | చింతలపూడి | నగర పంచాయతీ | 20 | పశ్చిమగోదావరి |
| (6) | పొదిలి | 1. పొదిలి<br>2. కంబాలపాడు<br>3. మాదాలవారిపాలెం<br>4. నందిపాలెం | నగర పంచాయతీ | 20 | ప్రకాశం |

అనుసూచి XI
(పరిచ్ఛేదము 3(1-బి))

| వరుస సంఖ్య | గ్రామ పంచాయతీలు/ ప్రాంతములు చేర్చబడిన పురపాలిక | చేర్చవలసిన గ్రామ పంచాయతీలు/ ప్రాంతములు | జిల్లా పేరు |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| (1) | పాలకొల్లు | 1. కొంతేరు మరియు అడవిపాలెం<br>2. ఉల్లంపర్రు<br>3. పాలకొల్లు గ్రామీణ<br>4. పూలపల్లి మరియు బగ్గేశ్వరం<br>5. వరిదానం | పశ్చిమగోదావరి |
| (2) | తాడేపల్లిగూడెం | 1. కొండ్రుపోలు<br>2. ఎల్. అగ్రహారం<br>3. కుచనపల్లి<br>4. ప్రత్తిపాడు<br>5. పడాల | పశ్చిమగోదావరి |
| (3) | తణుకు | 1. వెంకటరాయపురం టౌన్-షిప్<br>2. పైడిపర్రు<br>3. వీరభద్రాపురం | పశ్చిమగోదావరి |
| (4) | భీమవరం | 1. కొవ్వాడ అన్నవరం<br>2. చిన అమిరం<br>3. రాయలం<br>4. తాడేరు | పశ్చిమగోదావరి |
| (5) | తాడేపల్లి | 1. ప్రాతూరు<br>2. వడ్డేశ్వరం<br>3. పెనుమాక<br>4. ఇప్పటం<br>5. మల్లంపూడి<br>6. చిర్రావూరు<br>7. గుండిమెడ | గుంటూరు |

| | | | |
|---|---|---|---|
| | | 8. ఉండవల్లి<br>9. కుంచనపల్లి<br>10. కొలనుకొండ | |
| (6) | మంగళగిరి | 1. ఆత్మకూరు<br>2. నవులూరు<br>3. బేతపూడి<br>4. ఎర్రబాలెం<br>5. చినకాకాని<br>6. నిడమర్రు<br>7. నూతక్కి<br>8. కాజ<br>9. చినవడ్లపూడి<br>10. రామచంద్రాపురం<br>11. పెదవడ్లపూడి | గుంటూరు |
| (7) | బాపట్ల | 1. కొండబొట్లవారిపాలెం గ్రామ పంచాయతీలోని కొండబొట్లవారిపాలెం గ్రామం<br>2. అసోదివారిపాలెం గ్రామ పంచాయితీలోని అసోదివారిపాలెం గ్రామం<br>3. మరుప్రోలువారిపాలెం గ్రామపంచాయతీలోని మరుప్రోలువారిపాలెం మరియు మద్దిబోయినవారిపాలెం గ్రామాలు<br>4. ముత్తాయపాలెం గ్రామపంచాయతీలోని చింత్యాయపాలెం, ముత్తాయపాలెం మాచవారిపాలెం మరియు మత్స్యపురి గ్రామాలు | గుంటూరు |

| | | | |
|---|---|---|---|
| | | 5. పిన్నిబోయినవారిపాలెం గ్రామపంచాయతీలోని వల్లూరివారిపాలెం గ్రామం<br>6. నందిరాజుతోట గ్రామ పంచాయతీలోని నందిరాజుతోట మరియు హైదర్‌పేట గ్రామాలు<br>7. పశ్చిమ బాపట్ల గ్రామపంచాయతీలోని ధరివాడకొత్తపాలెం, కుక్కలవారిపాలెం, మహాత్మాజీపురం, వైఎస్ఆర్ నగర్, సుబ్బారెడ్డిపాలెం మరియు నాగేంద్రపురం గ్రామాలు<br>8. అదవి గ్రామపంచాయతీలోని ఆదర్శనగర్, హనుమంతనగర్, రామనగర్ మరియు సూర్యలంక గ్రామాలు | |
| (8) | పొన్నూరు | 1. చింతలపూడి<br>2. పెదైటికంపాడు<br>3. వడ్డిముక్కల<br>4. కట్టింపూడి<br>5. ఆలూరు | గుంటూరు |
| (9) | కందుకూరు | 1. దివివారిపాలెం<br>2. గనిగుంట<br>3. ఆనందపురం<br>4. చుట్టగుంట్<br>5. గల్లావారిపాలెం<br>6. ముక్కోడిపాలెం<br>7. కంద్రవారిపాలెం<br>8. షమీర్‌పాలెం<br>9. ఆనందపురం (ఎస్‌సి కాలనీ)<br>10. ఆనందపురం (ఎస్‌టి కాలనీ) | ప్రకాశం |

| | | | |
|---|---|---|---|
| (10) | కావలి | చౌదరిపాలెం | ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు |
| (11) | గూడూరు<br>(నెల్లూరు జిల్లా) | 1. పోతుపాలెం<br>2. చిల్లకూరు<br>3. చెన్నూరు<br>4. దివిపాలెం<br>5. నెల్లటూరు | ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు |
| (12) | శ్రీకాళహస్తి | 1. తొట్టంబేడు గ్రామపంచాయతీలో భాగమైన ఏదులగుంట, సాయిబాబానగర్, వడ్డికండ్రిగ, రామచంద్రాపురం మరియు ఎల్ఐసి కాలనీ<br>2. ఉడమాలపాడు గ్రామపంచాయతీలో భాగమైన దొమ్మరపాలెంగ్రామం<br>3. నారాయణపురం గ్రామపంచాయతీ<br>4. టి.ఎమ్.వి. కండ్రిగ గ్రామపంచాయతీ<br>5. అరవకొత్తూరు గ్రామపంచాయతీ మరియు<br>6. ఉరందురు గ్రామపంచాయతీ | చిత్తూరు |
| (13) | గుడివాడ | 1. వలివర్తిపాడు<br>2. లింగవరం<br>3. బిల్లపాడు<br>4. బొమ్ములూరు<br>5. మల్లాయపాలెం<br>6. భూషణగుళ్ల | కృష్ణా |

1994లోని 25వ చట్టమునకు సవరణ.

3. ఆంధ్రప్రదేశ్ పురపాలక కార్పొరేషన్ల చట్టము, 1994లోని,-

(1) 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) తరువాత ఈ క్రింది ఉప-పరిచ్ఛేదములు చొప్పించవలెను, అవేవనగా,-

"(3-ఎ) (i) ఉప-పరిచ్ఛేదములు (2) మరియు (3)లలో ఏమి ఉన్నప్పటికీ, అనుసూచిలోని 3వ గడిలో పేర్కొన్నట్టి ప్రాంతములు, అట్టి ప్రాంతమునకు ఏర్పాటు చేయబడిన గ్రామ పంచాయతీకి ఎన్నికైన నికాయము ఏదీ లేనపుడు, సదరు అనుసూచి 2వ గడిలో అందుకు అనుగుణమైన నమోదులో చూపిన పురపాలక కార్పొరేషన్‌ల పాలనలో ఉన్న ప్రాంతములో చేర్చబడి అందులో భాగమై ఉండును.

1994లోని 13వ చట్టము.

(ii) ప్రస్తుతము అమలులో ఉన్న ఏవేని ఇతర శాసనములలో ఏమి ఉన్నప్పటికి, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం, 1994 క్రింద గ్రామ పంచాయతీని తొలగించే ప్రక్రియతో సహా అనుసూచిలో గ్రామ పంచాయతీలను చేర్చడం వలన ఉత్పన్నమయ్యే అన్ని పర్యవసానములు పూర్తిఅయినట్లుగా భావించవలెను."

(2) సదరు చట్టములో ఈ క్రింది అనుసూచి చేర్చవలెను, అదేదనగా,-

అనుసూచి

(పరిచ్ఛేదము (3-ఎ))

| వరుస సంఖ్య | గ్రామ పంచాయతీలు/ ప్రాంతములు చేర్చబడిన పురపాలక కార్పొరేషన్లు | చేర్చవలసిన గ్రామ పంచాయతీలు/ ప్రాంతములు | జిల్లా పేరు |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| (1) | శ్రీకాకుళం | 1. పెద్దపాడు<br>2. పాత్రునివలస<br>3. ఖాజీపేట<br>4. చాపారం<br>5. కిల్లిపాలెం<br>6. తోటపాలెం<br>7. కుశాలపురం | శ్రీకాకుళం |
| (2) | రాజమహేంద్రవరం | 1. శాటిలైట్‌సిటి<br>2. కతేరు<br>3. హుకుంపేట<br>4. బొమ్మూరు<br>5. ధవళేశ్వరం<br>6. పిడింగొయ్యి<br>7. రాజవోలు<br>8. తొర్రేడు<br>9. వెంకటనగరం<br>10. వేమగిరి | తూర్పుగోదావరి |

రద్దు మరియు వ్యావృత్తులు.

4. (1) ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (మూడవ సవరణ) అధ్యాదేశము, 2020 (2020లోని 17వ అధ్యాదేశము) ఇందు మూలముగా రద్దు చేయడమైనది.

(2) ఆ విధంగా రద్దు చేయబడినప్పటికీ, అట్టి అధ్యాదేశము క్రింద ఏదైనా చేసినది లేదా తీసుకున్న చర్య ఏదీ, ఈ చట్టము క్రింద చేయబడినట్లు లేదా తీసుకొనబడినట్లుగానే భావించబడవలెను.

## ఉద్దేశాలు-కారణాలు

జనగణనను విజయవంతంగా నిర్వహించడానికి ముందుగా అవసరమైన పరిపాలనా విభాగాలపై 31-12-2020లోగా తుది నిర్ణయం తీసుకుని, జనగణన పూర్తయిన తరువాత చేసిన మార్పులను అమలుపరచవలసినవి ఏమీ లేవని నిర్ధారించుకుంటూ మరియు పరిపాలనా సరిహద్దులలో ఏవైనా మార్పులుంటే వాటిని 31-12-2020లోగా అమలుపరచవలసినదిగాను మరియు వాటి ప్రతులపై తమ సమ్మతి వ్రాతతో రాష్ట్రంలోని/కేంద్రపాలిత ప్రాంతంలోని జనగణన నిర్వహణా డైరెక్టరేట్లకు పంపాలని భారత ప్రభుత్వ రిజిస్ట్రారు జనరలు మరియు జనగణన కమీషనరు, 28-07-2020వ తేదీనాటి తన డి.ఓ.నెం.9/33/2019-సీడీ లేఖ ద్వారా అన్ని రాష్ట్రాలకు/కేంద్ర పాలిత ప్రాంతాలకు సూచించారు.

భారత ప్రభుత్వపు రిజిస్ట్రారు జనరలు మరియు జనగణన కమీషనరు యొక్క సూచనల ననుసరించి పురపాలికలు/కార్పొరేషన్ల పరిపాలనా సరిహద్దుల మార్పులు 31-12-2020కి ముందుగా పూర్తి చేయవలసి ఉన్నందున మరియు రాష్ట్ర శాసనసభ సమావేశములో లేనందున అధ్యాదేశము జారీచేయుట ద్వారా పురపాలక శాసనములను సవరించాలని ప్రతిపాదించబడినది.

పట్టణ స్థానిక సంస్థలకు వాటి పదవీ కాలావధి ముగిసేలోగా ఎన్నికలు నిర్వహించడం రాజ్యాంగపరంగా తప్పనిసరి. పట్టణ స్థానిక సంస్థల పదవీ కాలావధి ఇప్పటికే పూర్తయినందున, గ్రామ పంచాయతీలు/ప్రాంతాలను పట్టణ స్థానిక సంస్థలలోనికి విలీనం చేయడానికి ప్రస్తుతమున్న ప్రక్రియను పాటిస్తే, రాజ్యాంగపరమైన తప్పనిసరికి అనుకూలంగా రూపొందించబడిన సమయంలోపల వెంటనే ఎన్నికలు నిర్వహించడం చాలా కష్టతరమైనది.

పట్టణ లక్షణాలు, సామర్థ్యము మరియు పరిపూర్ణమైన పట్టణ రూపురేఖలు పొందిన ప్రతిపాదిత గ్రామపంచాయతీలను వివిధ స్టేక్ హోల్డర్స్‌లతో సంప్రదించిన మీదట కలెక్టర్లు మరియు జిల్లా మెజిస్ట్రేట్లు ఇప్పటికే గుర్తించి ఆనుకుని ఉన్న సమీప పట్టణ స్థానిక సంస్థలో విలీనం చేయడానికి మరియు క్రొత్త పట్టణ స్థానిక సంస్థగా ఏర్పాటు చేయడానికి సిఫారసు చేశారు.

పురపాలక కార్పొరేషన్ల చట్టములు, పురపాలికల చట్టము, పంచాయతీరాజ్ చట్టము వంటి శాసనాలు మరియు వివిధ శాఖల క్రింద స్థానిక సంస్థలు పాలించబడతాయి. ప్రతీ చట్టము ఒక స్వతంత్రమైనది మరియు ఏ చట్టము కూడ ఇతర చట్టముల నిబంధనలను అధిగమించలేనందున, వాటి క్రింద చేసిన ప్రతీ చట్టపు అంతర్గత నిబంధనలు మరియు నియమాలతో వ్యవహరించడం సంబంధిత శాఖలకు కష్టతరమైనది. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్ పురపాలికల (పురపాలికలు/నగర పంచాయతీల లోనికి/నుండి ప్రాంతములను చేర్చు/విడదీయ) నియమములు, 2015ను అమలుపరచడం జటిలమైనది మరియు సమయాభావముతో కూడినది. ఇది గ్రామ పంచాయతీలు/పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పాటించవలసిన ప్రక్రియను విహితపరుస్తుంది మరియు ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీల (గ్రామాల ప్రకటన/అధిసూచించకపోవుట/ఏర్పాటు) నియమములు, 2007 క్రింద విహితపరచిన ప్రక్రియకు కొంతవరకు విరుద్ధమైనదిగా ఉంటుంది.

గ్రామ పంచాయతీలు/ప్రాంతాలను పట్టణ స్థానిక సంస్థలలో విలీనం చేస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువులను, గౌరవనీయ ఉన్నత న్యాయస్థానం ప్రక్రియాపరంగా క్రమరాహిత్యమైనవని పేర్కొంది. ఆ విధంగా ప్రస్తుతానికి విలీనము వంటి పై దావాలు గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో పెండింగులో ఉన్నాయి.

అయినప్పటికీ, న్యాయస్థాన విచారణలోనున్న విషయము మరియు గ్రామ పంచాయతీల విలీనం/యూఎల్‌బీల ఏర్పాటుపై గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో పెండింగులోనున్న కేసుల గురించి ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరలును సంప్రదించినపుడు, ఆయన, ఎన్నికల అధిసూచనను జారీ చేయవలసిన తేదీకి చాలా ముందే, రాష్ట్రము 2019 డిసెంబర్ నెలలోనే విలీన ప్రక్రియను ప్రారంభించిందని, సవరణ చేయడం ద్వారా రాష్ట్ర నిర్ణయమును న్యాయస్థానము సమక్షమునకు తీసుకొని వెళ్ళడం సముచితమైనదని అభిప్రాయం వ్యక్తపరిచారు. ప్రస్తుత కేసులో సవరణను సమర్పించడం ద్వారా గ్రామ పంచాయతీలను విలీనం చేయకపోవడమనే నిర్ణయమును సవాలు చేయడం కృష్ణకుమార్ వర్సెస్ బీహార్ రాష్ట్రం (2017) 2 ఎస్‌సీజె 136లో గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం పేర్కొనినట్లుగా ప్రస్తుతం అధ్యాదేశం జారీచేయు ప్రక్రియ శాసనసభ యొక్క చర్య అయినందున అటువంటి పరిస్థితులలో కేసుల పెండింగు ఒక ప్రశ్నగా ఉండదు.

13 పురపాలికలు మరియు 2 పురపాలక కార్పొరేషన్లకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమీషను ఎన్నికల అధిసూచనను జారీచేయక పోయినట్లతే, మధ్యంతర ఉత్తరువులు అమలులో ఉన్న సమయంలో విలీన ప్రక్రియ ప్రారంభించబడినదనే కారణముపై సవాలు చేయలేము మరియు అనేక రిట్ పిటీషన్లలో గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానము తుది ఉత్తరువులు జారీ చేసింది అని అడ్వకేటు జనరలు అభిప్రాయపడ్డారు. ఆ విధంగా, అధ్యాదేశము జారీ చేయడంపై కేసుల పెండింగు ప్రభావము ఉండకపోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

తొంభైఆరు (96) గ్రామ పంచాయతీలను పదమూడు (13) పురపాలికలకు మరియు రెండు (2) పురపాలక కార్పొరేషన్లకు సమీపంలో ఉన్న పదిహేను (15) పట్టణ స్థానిక సంస్థలలోనికి చేర్చాలని ప్రతిపాదించబడింది మరియు పద్దెనిమిది (18) గ్రామ పంచాయతీలను విలీనం చేయడం ద్వారా ఆరు (6) పట్టణ స్థానిక సంస్థలను ఏర్పాటు చేయాలని కూడ ప్రతిపాదించబడింది. పైన పేర్కొన్న పదిహేను (15) పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమీషను ఎన్నికల కార్యక్రమమునకైన ఎటువంటి అధిసూచనను జారీచేయలేదు. పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు ఫైలును పంపినపుడు, ప్రతిపాదిత గ్రామ పంచాయతీలను పదిహేను (15) పట్టణ స్థానిక సంస్థలలో చేర్చడానికి మరియు ఆరు (6) పట్టణ స్థానిక సంస్థలను ఏర్పాటుకు సంబంధించి, ఎమ్‌పిటిసిల ఎన్నికల నిర్వహణకు ఎన్నికల నోటీసులను జారీ చేయలేదని తెలియజేశారు.

భారత ప్రభుత్వపు రిజిస్ట్రారు జనరల్ మరియు జనగణన కమీషనరు యొక్క సూచనల ననుసరించి పురపాలికల/కార్పొరేషన్ల పరిపాలనా సరిహద్దులలోని మార్పులను 31-12-2020 లోపుగా పూర్తిచేయవలసినందున మరియు రాష్ట్ర శాసనసభ అప్పట్లో సమావేశంలో లేనందున, అధ్యాదేశమును జారీ చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనమును సవరించాలని ప్రతిపాదించడమైనది.

తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965 (1965లోని 6వ చట్టము) మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలక కార్పొరేషన్ల చట్టము 1994 (1994లోని 25వ చట్టము)లను తగిన విధంగా సవరించాలని నిర్ణయించడమైనది.

అప్పట్లో శాసనసభ ప్రోరోగ్ చేయబడి సమావేశములో లేనందున మరియు పై నిర్ణయమును వెంటనే అమలుపరచాలని నిర్ణయించినందున, గవర్నరు, 2020 డిసెంబరు 31వ తేదీన ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (మూడవ సవరణ) అధ్యాదేశము, 2020 (2020లోని 17వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను జారీచేశారు.

ఈ బిల్లు, పై నిర్ణయమును అమలుపరచుటకు మరియు సదరు అధ్యాదేశము స్థానే ఉంచుటకు ఉద్దేశించినది.

బొత్స సత్యనారాయణ,
పురపాలక పరిపాలన మరియు
పట్టణాభివృద్ధి శాఖ మంత్రి

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (సవరణ) బిల్లు, 2021ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

బొత్స సత్యనారాయణ,
పురపాలక పరిపాలన మరియు
పట్టణాభివృద్ధి శాఖ మంత్రి

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.